www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 23 జూన్ 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

'జగనన్నగోరుముద్ద'లో మెనూ పాటించాలి

ప్రజాశక్తి-మండపేట

జగనన్న గోరుముద్ద నాణ్యత ప్రమాణాలతో మెనూ ప్రకారం చేయాలని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పి.శాలెంరాజు అన్నారు. అర్తమూరు, తాపేశ్వరం గ్రామాల్లోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలను ఆయన గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులకు జగనన్న కిట్స్, పుస్తకాలు, షూస్, యూనిఫామ్ తదితర సామగ్రి అందాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగనన్న గోరుముద్ద పథకాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి బ్యాగ్స్ రావలసివుందని వచ్చిన ఒకటి, రెండు రోజుల్లో వాటినీ విద్యార్థులకు అందజేస్తామన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న శాలెంరాజు

కొండెక్కిన చికెన్ ధర

- స్కిన్ లెస్ ధర కిలో రూ.300
- మందగించిన అమ్మకాలు
- వ్యాపారం లేక దుకాణాలు వెలవెల

ప్రజాశక్తి-రాజోలు

రోజురోజుకు చికెన్ ధరలు కొండెక్కుతున్నాయి. దీనితో నాన్ వెజ్ లేకుంటే ముద్దయిన దిగని వాళ్లకు చికెన్ కొనాలంటే జేబులు చిల్లవుతున్నాయి. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కేజీ ధర స్కిన్‌లెస్ చికెన్ ధరరూ.300, స్కిన్‌తో చికెన్ ధర రూ.280కు చేరుకుంది. కొద్ది రోజులుగా విపరీతమైన ఎండ తీవ్రత కారణగా కోళ్ళు చనిపోతుండంతో డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడంతో చికెన్ ధరలకు రెక్కలు వచ్చాయి.

మూడు నెలల నుంచి కిలో చికెన్ రూ.100 నుంచి రూ.140 వరకు ధర పెరుగుతూ వచ్చింది. ఒక్కసారిగా కిలో చికెన్ రూ.300 పలకడంతో చికెన్ కొనడానికి మాంసం ప్రియులు వెనక్కి తగ్గుతున్నారు. దీంతో అమ్మకాలు తగ్గి వ్యాపారులు లబోదిబోమంటున్నారు. సాధరణంగా మార్కెట్లో ఒక్కో చికెన్ దుకాణంలో రోజుకు రూ.100 నుంచి రూ.150 కిలోలు అమ్మకాలు జరిగేవి. ధర పెరగడంతో 30 నుంచి 50 కిలోలు మాత్రమే అమ్ముడుపోతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. మధ్యాహ్నం నుంచి కిలో చికెన్ రూ.20 తగ్గించినా కొనుగోలుదారులు ముందుకు రావడంలేదని వ్యాపారులు వాపోతున్నారు. రాష్ట్రం లో కోళ్ల ఫారాలు ఎక్కువ సంఖ్యలో ఉన్నా గత కొద్ది రోజులుగా ఎండ తీవ్రతకు బ్రాయిలర్ కోళ్లు తట్టుకోలేక మత్యువాత పడుతుండడంతో ఫారాల సంఖ్య తగ్గుతోంది.

కర్ణాటక రాష్ట్రంలో కాస్త ఎండ తీవ్రత తక్కువగా ఉండడంతో బ్రాయిలర్ కోళ్ల పెంపకం ఎక్కువగా ఉంటుంది. కృష్ణ,గుంటూరు వంటి ప్రాంతాల నుంచి కోళ్లను దిగుమతి చేసుకుంటున్నట్లు వ్యాపారులు తెలిపారు. గతంతో పోలిస్తే కోళ్లకు వేసే దాణా ధరలు పెరిగాయి. సోయా, మొక్కజొన్న, సజ్జలను మిశ్రమం చేసి దాణాగా తయారు చేసి కోళ్లకు అందిస్తారు. ప్రస్తుతం 50 కేజీల బస్తా రూ.2500 ఉండగా, గత సంవత్సరం రూ.1800 విక్రయించే వారు. దాణా ధర పెరగడంతో పాటు వేసవిలో కోళ్ళ డిమాండ్ తగ్గ సప్లరు లేకపోవడంతో చికెన్ ధరలు కూడా రోజురోజుకు పెరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. పెరిగిన ధరలపై సామాన్యులు మండిపడుతున్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో. చికెన్ నే కాదు ఏది కొనలేని పరిస్థితి అంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

చికెన్ విక్రయిస్తున్న వ్యాపారి

చికెన్ కొనలేకపోతున్నాం

చికెన్ ధర పెరగడంతో కొనలేకపోతున్నాం. మార్కెట్లో రేట్లు చూస్తే సామాన్యులు చికెన్ కొనలేని పరిస్థితి తలెత్తింది. చికెన్‌కి బదులు పప్పన్నంతోనే సర్దుకుపోతున్నాం. రోజు కూలి పనికి పోతే రూ.500 నుంచి రూ.600 ఇస్తున్నారు. రోజంతా కూలి పని చేస్తే చికెన్‌కే సరిపోయే పరిస్థితి తలెత్తింది.

- బళ్ల వెంకన్న,శివకోడు గ్రామం

వ్యాపారం లేక నష్టపోతున్నాం

మార్కెట్లో లైవ్‌కోడి ధర రూ.230 పైనే పలుకుతోంది. ఇలాంటి సమయంలో ధరలు పెరగడం మామూలే. ధరలు పెరగడంతో చికెన్ కొనేందుకు జనాలు రావడం లేదు. మధ్యాహ్నం కిలోపై రూ.20 తగ్గించినా ఎవరు కొనడం లేదు. ప్రతిరోజు వ్యాపారంలో నష్టపోతున్నాం. చికెన్ ధరలు తగ్గించాలి.

- ఏడిద నానాజీ, చికెన్ వ్యాపారి,రాజోలు

పట్టణంలో ప్రజా సమస్యల తిష్ట

మేధావుల సభలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో అనేక ప్రజా సమస్యలు తిష్ట వేశాయని, పాలకులు వాటిపై దృష్టి పెట్టాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. వారాహి విజయయాత్రలో భాగంగా అమలాపురంలో గురువారం నిర్వహించిన జన వాహిని కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక సత్యనారాయణ గార్డెన్స్‌లో మేధావులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పవన్‌కల్యాణ్ స్థానిక సమస్యలను అడిగి తెలుసు కున్నారు.

వికలాంగుల పెన్షన్ లకు నిబంధనలు విధించి వికలాంగులకు అన్యాయం చేస్తున్నారని పవన్‌కల్యాణ్‌కు వివరించారు. అలాగే వికలాంగులకు వచ్చే పెన్షన్ సరిపోవడం లేదన్నారు. వికలాగుల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని పవన్ హామీ ఇచ్చారు. కోనసీమ అల్లర్ల కేసులో అమాయకులపై పెట్టిన కేసులు ఇంతవరకు ఎత్తి వేయలేదంటూ పవన్ కల్యాణ్‌కు కేసుల్లో అరెస్ట్ అయిన పిల్లల తల్లిదండ్రులు తెలిపారు. ఘటన తో సంబంధం లేకపోయినా చదువుకునే విద్యార్థులపై కేసులు మోపడంతో తమ పిల్లల భవిష్యత్తు ఎటూ కాకుండా పోయిందని, పిల్లలకు వీసా, పాస్ పోర్ట్ వంటివి రావని ఉద్యోగాల విషయంలో కూడా ఇబ్బంది అవుతుందని వారు పవన్‌కల్యాణ్ కు తెలిపారు. అమలాపురం స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ లో బస చేసిన పవన్ కల్యాణ్‌ను చూసేందుకు యువత, మహిళలు, పిల్లలు అక్కడికి చేరుకున్నారు. కానీ సెక్యూరిటీ సిబ్బంది వారిని లోపలికి అనుమతించకపోవడంతో పవన్ చూసేందుకు పంపాలని అల్లవరం మండలం బెండమూర్లంక చెందిన వీర మహిళలు రోడ్డుపైనే బైఠాయించి ధర్నా నిర్వహించారు. సత్యనారాయణ గార్డెన్స్ ఎదుట రోడ్డుపై బైఠాయించడంతో ఎక్కడికి అక్కడే వాహనాలు నిలిచిపోయీ కొంతసేపు ట్రాఫిక్కుట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

సమస్యలు తెలుసుకుంటున్న పవన్‌కల్యాణ్

పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత

మున్సిపల్ ఛైర్‌పర్సన్ దుర్గారాణి

ప్రజాశక్తి -మండపేట

పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యతని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. గురువారం పట్టణంలోని 27వ వార్డులో పర్యటించిన రాణి పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణనను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. 3వ వీధిలో వర్షం వచ్చినప్పుడు డ్రెయిన్‌లో నీరు ఇళ్లలోకి వచ్చేస్తుందని స్థానికులు ఆమె దష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ఈ రోడ్డు నిర్మాణం నిమిత్తం నిధులు కేటాయించామని త్వరలో డ్రెయిన్ నిర్మాణం చేపడతామన్నారు. పట్టణ పారిశుధ్యంపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, కౌన్సిలర్లు శెట్టి కళ్యాణి, మారిశెట్టి సత్యనారాయణ, మొండి మురళి, శానిటరీ ఇన్స్పెక్టర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

గృహిణితో మాట్లాడుతున్న మండపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాణి

భూ రీసర్వేను వేగవంతం చేయాలి: ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రాజోలు

ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగుతున్న భూ రీ సర్వేను వేగంగా పూర్తి చేయాలని అమలాపురం ఆర్‌డిఒ వసంతరాయుడు అధికారులకు ఆదేశించారు. రాజోలు మండలంలోని తాటిపాక గ్రామంలో గురువారం రెవెన్యూ తహశీల్దార్ బి.మురళీ ముక్తేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న భూ రీ వాల్యుడేషన్ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ భూముల రీసర్వే పనులు పూర్తి చేస్తున్నామని, ప్రస్తుతం భూములకు ఎల్పిఎంలు ఇస్తున్నట్లు వారు వివరించారు. అలాగే ఇళ్లకు పిపిఎంలుగా సర్వే చేయవలసి ఉందన్నారు. భూ రీ సర్వే పనులు సకాలంలో పూర్తిచేసే విధంగా పనులు వేగవంతం చేయాలని రెవెన్యూ సిబ్బందికి, సర్వేలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాటిపాక రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్ తాటిపాక గ్రామ సర్వేర్లు, రైతులు పాల్గొన్నారు

తాటిపాకలో రీసర్వే పనులు పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాల దగ్ధం

ప్రజాశక్తి-మండపేట

షార్ట్ సర్క్యూట్ కారణంగా గహోపకరణాలు దగ్ధమైన సంఘటన మండపేటలో చోటుచేసుకుంది. పట్టణంలోని బురుగుంట చెరువు సమీపంలో గుణ్ణం వీర వెంకట సత్యనారాయణ విద్యుత్ మోటార్ సైకిల్ కు రాత్రి ఛార్జింగ్ పెట్టి పడుకున్నారు. అయితే బుధవారం అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగి గహోపకరణాలు కారణాలు కాలిపోవడంతో మండపేట అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. అగ్నిమాపక అధికారులు మంటలు అదుపు జేశారు. ఈ ప్రమాదంలో రూ.లక్ష ఆస్తి నష్టం ఉంటుందని అంచనా వేశారు.

వైసిపిలో 200 మంది టిడిపి కార్యకర్తల చేరిక

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అల్లవరం మండలం కొమర గిరిపట్నం శాంతినగర్, మన్నా కాలనీకి చెందిన 200 మంది టిడిపి కార్యకర్తలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎంఎల్ఎ బొమ్మి ఇజ్రాయిల్, మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ సమక్షంలో గురువారం వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో అర్హులందరికీ పథకాలు అందుతున్నాయని అన్నారు. గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు, మహిళలు వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇళ్ల శేషగిరిరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు కొనుకు గౌతమి, సర్పంచ్ రాపాక విజయలక్ష్మి, నాని రాజు, సురేష్ వర్మపి వెంకటేశ్వరరావు, బొంతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

వాటి స్థానంలో వశీకరణ, క్షుద్రజా, మర్మయోగ, తాంత్రిక..టక్కుటమారా అవార్డులు ప్రవేశపెట్టబోయ్యా..!!

వేసవి వస్తే తప్పని తాగునీటి ఇబ్బందులు

పరిష్కరించాలని మంత్రి వేణుకు భట్లపాలిక గ్రామస్తుల వినతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని శివారు గ్రామాలైన భట్లపాలిక, మసకపల్లి, దొరువుపేట గ్రామస్తులు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లు బోయిన శ్రీనివాస వేణుగోపాలకష్ణ దష్టికి తీసుకు వచ్చారు. వేసవి వస్తే మంచినీటికి ఇక్కట్లు తప్పడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం భట్లపాలిక గ్రామం లో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. మంత్రి మాట్లాడుతూ బట్లపాలిక, దరువుపేట గ్రామాల్లో తాగునీటి సమస్యకు రక్షిత మంచినీటి సదుపాయాలకు రూ.65లక్షలతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. దరువు పేటలో రూ.5లక్షలతో కమ్యూనిటీ షెడ్డు నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి గడప..గడపకూ తిరుగుతూ ప్రభుత్వపరంగా అందుతున్న లబ్ధి వివరించారు. సమస్యలు ఏమైనా ఉంటే అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం అని అన్నారు. నవరత్నాలలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న వైఎస్ఆర్ సున్నా వడ్డీ, వైఎస్ఆర్ ఆసరా, వాహనమిత్ర, జగనన్న అమ్మఒడి, వైఎస్ఆర్ రైతు భరోసా, కాపు నేస్తం, వైఎస్ఆర్ పెన్షన్ కానుక, జగనన్న వసతి దీవెన, పథకాలు ప్రతి గడపగడపకు అందాయని ఆయన వివరించారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి అక్కడ అందుతున్న మధ్యాహ్న భోజనం, రాగి జావా, చిక్కి , అన్ని సక్రమంగా పెడుతున్నారా లేదా అని చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కె.గంగవరం ఎంపిపి పంపన నాగమణి, ఎంపిడిఒ ఎన్.శ్రీనివాసరావు, తహశీల్దార్ వైద్యనాథ్ శర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

భట్ల పాలికలో మంత్రి వేణుకు మంచినీటి సమస్య వివరిస్తున్న మహిళలు

బాధిత కుటుంబాలకు సాయం

ప్రజాశక్తి-యంత్రాంగం

పలుచోట్ల అగ్నిప్రమాదబాధిత కుటుంబాలకు, ఈదురుగాలులకు ఇల్లు దెబ్బతిన్న బాధితునికి గురువారం ప్రజాప్రతినిధులు ఆర్థికసాయం, నిత్యావసరవస్తువులు అందజేశారు.

ఆత్రేయపుర మండలంలోని వెలిచేరు శివారు యూజీ పాలెంలోఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన మిద్దె కృష్ణకుమారిని గురువారం ఎఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు రూ.10 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈయన వెంట గ్రామ సర్పంచ్ వేముల శ్రీను తదితరులు ఉన్నారు.

రామచంద్రపురం కె.గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలో మాధవ నగర్ లో బుధవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించి పాలెపు సత్యనారాయణ కి చెందిన పూరిల్లు అగ్నికి ఆహుతి అయ్యింది. కుటుంబ సభ్యులకు కోటిపల్లి గ్రామ సర్పంచ్ పెమ్మాడి బేబి సత్తిబాబు ఆధ్వర్యంలో బియ్యం బస్తాలు, కూరగాయలు, నిత్యావసర వస్తువులను గ్రామ పెద్దలు పప్పుల సాయిబాబు చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా ప్రభుత్వం నుండి బాధితులకురావాలిసిన నష్టపరిహారం కూడా అందేలా చేస్తామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మానే సాయిబాబు , మతుకుమిల్లిబాబీపంతాడిహరిబాబు, పాలెప్ను శ్రీరాములు పాల్గొన్నారు. **కొత్తపేట** మోడేకుర్రు గ్రామంలో ఇటీవల సంభవించిన ఈదురుగాలులకు చెట్టు విరుగుపడి మెకానిక్ శీలం దుర్గాప్రసాద్ ఇల్లు ధ్వంసమైంది.అయితే ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో మోడేకుర్రు గ్రామ టిడిపి నాయకులు కొత్తపేట నియోజకవర్గం ఇన్చార్జ్ బండారు సత్యానంద రావు కి విషయం తెలియజేశారు.ఆయన మోడేకుర్రు గ్రామ టిడిపి నాయకులతో కలిసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, రెడ్డి శ్రీనివాస్, జక్కంశెట్టి చంటి, గుబ్బల మూర్తి, సరళ్ళ రాజబాబు. యలమంచిలి వెంకటేశ్వరరావు బొక్క కుమార్ దొమ్మేటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోటిపల్లిలో బాధిత కుటుంబానికి నిత్యావసరాలు అందజేస్తున్నదృశ్యం

స్థలాలు, గ్రామకంఠాలను ధారాదత్తం చేస్తున్న ఎంఎల్ఎ

టిడిపి నేతల ఆరోపణ

ప్రజాశక్తి-రావులపాలెం

విలువైన స్థలాలను, గ్రామ కంఠాలను ప్రస్తుత వైసిపి ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి తన పార్టీకి చెందిన వైసిపి కార్యకర్తలకు ధారాదత్తం చేస్తున్నారని టిడిఎ నేతలు ఆరోపించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు కాసా విజయ్ సాగర్,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లి యేసు, రావులపాలెం గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబులు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో లక్షాధికారులకు పట్టాలి ఇచ్చి విలువైన స్థలాలను కట్టబెట్టబోతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.కోట్లు వెచ్చించి రైతుల నుండి భూములను సేకరించి ఇళ్ల స్థలాల పేరిట పట్టాలు పంచిపెట్టిందన్నారు. పట్టాల పంపిణీలో పలువురు అనర్హులకు సైతం పట్టాలు అందించారని, అర్హులకు పట్టాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందన్నారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల కోసం అనర్హులను తొలగించాలి, లేకుంటే ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి పంపిణీ చేయాలని కోరుతున్నాం అన్నారు. అలా కాకుండా గ్రామాల్లో భవిష్యత్తు అవసరాల కోసం ఉంచిన గ్రామ కంఠాలును పంపిణీ చేసుకుంటూ పోతే భవిష్యత్తులో ప్రజా అవసరాలకు సంబంధించి స్థలాలు లేకుండా పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉన్నా నేడు స్థలాలు దొరకని పరిస్థితి నెలకొని ఉందన్నారు. అధికారులు పూర్తిస్థాయిలో స్థలాల దోపిడిపై దష్టి పెట్టాలి, లేకుంటే జరుగుతున్న అక్రమాలకు న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. సమావేశ:లో ముత్యాల బాబ్జి, కాసా విజయసాగర్,పల్లి ఏసు,బొంతు రాంబాబులు హెచ్చరించారు.

సమిష్టి కృషితోనే కుష్టు నిర్మూలన

ప్రజాశక్తి-ఆలమూరు

సమిష్టి కృషితో కుష్టు వ్యాధిని నిర్మూలిద్దామని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు అన్నారు. మండలం లోని చొప్పెల్ల పంచాయతీ కార్యాలయంలో స్థానిక పిహెచ్‌సి ఆధ్వర్యంలో సర్పంచ్ దంగేటి చంద్ర కళ అధ్యక్షతన ఎల్‌సిడిసి సర్వేపై ఆశాలకు, వాలంటీర్లకు, తొలిదశ అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమం నిర్వహించగా ఎంపిపి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సువర్చల మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి క్షేత్రస్థాయిలో జరిగే కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు సర్వేను సిబ్బంది త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. వ్యాధి సోకినట్లు గుర్తించిన తక్షణమే ఉన్నతాధికారులకు వివరాలు అందజేయాలన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ శ్రద్ధగా సర్వేపై వేగంగా స్పందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్యామ్ సుందర్, డిపిఎంఒ వెంకటేశ్వరరావు, సూపర్ వైజర్ ఎన్.వెంకటేశ్వర్లు, హెచ్‌వి సిహెచ్.బేబి, ఎఎన్ఎంలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్యులు

దీప్తి కళాశాల్లో పుస్తక ఆవిష్కరణ

ప్రజాశక్తి-మామిడికుదురు

మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల్లో తరంగ దృశా శాస్త్రం పుస్తక ఆవిష్కరణ గురువారం జరిగింది. ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ వివిఎస్‌పి.యర్రంశెట్టి భౌతికశాస్త్రంలో రచించిన మరో కొత్త పాఠ్య పుస్తకం 'తరంగ దశా శాస్త్రం(వేవ్ ఆప్టిక్స్)' ముంబాయి కి చెందిన హిమాలయ పబ్లికేషన్ సంస్థ ప్రచురించింది. ఈ పాఠ్య పుస్తకాన్ని గురువారం ఆ సంస్థ ప్రతినిధులు ఆవిష్కరణ చేసి అందుబాటులోకి తీసుకొని వచ్చారని యర్రంశెట్టి తెలిపారు. అన్ని యూనివర్సిటీల్లో డిగ్రీ రెండో సెమిస్టరు చదువుతున్న బిఎస్‌సి ఫిజిక్స్ విద్యార్థుల కోసం ఈ పాఠ్యపుస్తకాన్ని రచించినట్లు తెలిపారు. ఇప్పటికే ఆయన డిగ్రీ నాల్గో సెమిస్టరు చదువుతున్న విద్యార్థులకు ఎలక్ట్రిసిటీ, మాగ్నేటిజం మరియు ఎలక్ట్రానిక్స్ పాఠ్య పుస్తకం, మోడరన్ ఫిజిక్స్ పాఠ్య పుస్తకం, మొదటి సెమిస్టర్‌లో ఉన్న ఎలక్ట్రికల్ అప్లిన్సెస్, అన్ని సైన్స్ కోర్సుల విద్యార్థులకు నానోసైన్స్ పుస్తకాలను రచించారు. ప్రస్తుతం రాసిన 'వేవ్ ఆప్టిక్స్' విద్యార్థులు సులువుగా ఫిజిక్స్ సబ్జెక్టు ను అర్థం చేసుకునే వీలుగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆదికవి నన్నయ్య విశ్వ విద్యాలయం భౌతిక శాస్త్ర హెచ్ఒడి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, దీప్తి విద్యాసంస్థల ఛైర్మన్ డివివి.సత్యనారాయణతో పాటుగా పలువురు అభినందనలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ పరిదిలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 23వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలిపివేస్తామని ఆ శాఖ రామచంద్రపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై. విజయానంద్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ లైన్ల మరమ్మ తుల కారణంగా స్థానిక ఏడిద బై పాస్ రోడ్డు, సంగంకాలని, విజ యలక్ష్మి నగర్, మెహర్ ఆశ్రమం తదితర ప్రాంతాల్లో సరఫరా నిలుపుదల చేస్తామ న్నారు. వినియోగదారులు సహకరిచాలన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు గురువారం పరామర్శించారు. మండపేట, కపిలేశ్వరపురం మండలం అంగర, వాకతిప్ప, చిన కోరుమిల్లి, కపిలేశ్వరపురం గ్రామాలలోని వల్లూరి రత్నం, అవ్వారు ప్రకాశం, గుడిమెట్ల జాన్ రత్నం, ఖండవిల్లి వీరబద్రరావు, దొమ్మేటి సునీత, నందారపు సూర్యనారాయణ, సూరవరపు సత్తిబాబు, ఈదర గాంధీ, శీలం నారాయణ మూర్తి, దేశిరాజు నాగమణి, కొప్పిశెట్టి సత్యవతి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలి పారు. కార్యక్రమంలో పట్టణ, గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటిపల్లి రేవు

28న కోటిపల్లి రేవుకు బహిరంగ వేలం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రెండు నెలలుగా వాయిదా పడిన కె.గంగవరం మండలంలోని కోటిపల్లిరేవుకు ఈ నెల 28 న బహిరంగ వేలం నిర్వహిస్తామని మండల పరిషత్ అధికారి ఎన్.శ్రీనివాస్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి కనిష్ఠ ధరగా రూ.68.12 లక్షలు నిర్ణయించారన్నారు. టెండరు కొరకు దరకాస్తులను ఈ నెల 26 నుంచి 27 వరకూ మండల పరిషత్ కార్యాలయం వద్ద తీసుకోవచ్చన్నారు. దరఖాస్తుదారుడు దరావత్తు రూ.13,62, 460 లు చెల్లించాలని, సీల్డ్ టెండర్ లు ఈనెల 28 మధ్యాహ్నం 12 గంటలకు తెరుస్తారన్నారు. అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహిస్తామని ఆయన వివరించారు. కోటిపల్లిరేవు బహిరంగ వేలంపై మరిన్ని వివరాల కోసం మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించి తెలుసుకోవచ్చునని ఆయన తెలిపారు.

నవోదయకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-ఆత్రేయపురం

నవోదయ ఎంట్రన్స్ లో ప్రతిభ కనబరిచిన మం డలం లోని పేరవరం మెయి న్ స్కూల్ విద్యార్థిని యార్లగడ్డ సుష్మ నవోదయ పాఠశాల్లో ఆరవ తరగతి ప్రవేశానికి ఎంపికైంది. 2023- 24 విద్యా సంవత్సరానికి సంబంధించి నవోదయ లో జరిగిన పరీక్షలు ప్రతిభ కనబరిచింది ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులకు, యార్లగడ్డ సుష్మకు యుటిఎఫ్ ఆత్రేయపురం మండల శాఖ గౌరవ అధ్యక్షులు ప్రసాద్ సభ్యులు శుభాకాంక్షలు. తెలిపారు

యార్లగడ్డ సుష్మ

శతాధిక వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఆత్రేయపురం మండలంలోని లొల్ల గ్రామానికి చెందిన బుద్ధ రాజు సీతమ్మ శతాధిక వృద్ధురాలు(102) గురు వారం మృతి చెందారు. ఆమెకు ఒక కుమారుడు. 5 మంది మనవరాలు ఇద్దరు మనవళ్లు, 13 మంది. ముని మనువళ్లు ఉన్నారు



సీతమ్మ (ఫైల్)

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

చోరీ కేసుల్లో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-కడియం

జనవరి నెల నుండి వరుస దొంగతనాలకు పాల్పడుతూ కడియం పోలీసులకు కంటిమీద నిద్ర లేకుండా చేసిన నిందితుని ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. సౌత్ జోన్ డిఎస్‌పి శ్రీనివాసులు కడియం పోలీస్ స్టేషన్‌లో గురువారం వివరాలను వెల్లడించారు. కడియం మండలం బుర్రిలంక గ్రామంలో గత జనవరి నెల నుండి జూన్ వరకు 5 వరుస దొంగతనాలు జరిగాయి. సిఐ పివిజి తిలక్ ప్రత్యేక దష్టి సారించి క్రైమ్ బ్రాంచ్ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు. కడియపులంక కాలువ రేవు వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న బుర్రిలంక గ్రామానికి చెందిన దేగల శ్రీనివాసును అదుపులోకి తీసుకున్నారు. ఐదు దొంగతనాలు తానే చేసినట్టు అతడు అంగీకరించాడు. అతడి వద్ద నుంచి సుమారు 202.218 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు 30 తులాల వెండి వస్తువులు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీటి విలువ సుమారు రూ.12 లక్షలు ఉంటుందని డిఎస్‌పి తెలిపారు. క్రైమ్ బ్రాంచ్ సురేష్ బాబు, లక్ష్మణ్, ప్రసన్నకుమార్‌ను డిఎస్‌పి అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కడియం

కడియపులంక జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపి వైద్యుడు అక్కడికక్కడే మతి చెందాడు. రాజమహేంద్రవరం రూరల్ మండలం కోలమూరు లో నివాసముంటున్న తాతపూడి ప్రసాద్ (50) తన స్వగ్రామం ఆలమూరు వెళ్లి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆయన మతి చెందినట్లు తెలుస్తోంది.

బస్సు ఢీకొని యువకుడు మరణం

ప్రజాశక్తి-రాజానగరం

తూర్పుగోనుగూడెం సమీపంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీ కొని ఒక యువకుడు మృతి చెందాడు. మరొక యువకునికి తీవ్ర గాయాలైనాయి. దీనిపై స్థానిక పోలీసులు తెలిపిన వివరాలివి. బుధవారం అర్ధరాత్రి శ్రీరాంనగర్‌కు చెందిన అల్లు రఘు(23), రాకోటి సాయి బైకుపై జగ్గంపేట వెళుతుండగా ట్రావెల్ బస్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రఘు తలకు బలమైన గాయం తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. సాయి కాళ్లకు తలకు తీవ్ర గాయాలయ్యాయి.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-జగ్గంపేట

పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను జగ్గంపేట ఎస్ఐ విద్యాసాగర్ అదుపులోకి తీసుకున్నారు. పోలవరం కాలువ వద్ద పేకాడుతున్నట్టు వచ్చిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించారు. వీరిపై కేసు నమోదు చేసి రేపు ఉదయం కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.

ఎరువుల దుకాణాలపై దాడులు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మండలంలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలపై వ్యవసాయ శాఖ తనిఖీ అధికారులు గురువారం ఆకస్మిక దాడులు చేపట్టారు. వ్యవసాయ శాఖ డిడి హరి ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో పలు దుకాణదారులకు చిన్నచిన్న మార్పులు చేర్పులు సూచించారు. లింగంపర్తిలోని లక్ష్మీపార్వతి ఎరువులు పురుగుమందు దుకాణంలో భారీ ఎత్తున అవకతవకలను అధికారులు గుర్తించారు. వివిధ కంపెనీలకు చెందిన 37.575 మెట్రిక్ టన్నుల ఎరువులు అమ్మకాలను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దాడుల్లో వ్యవసాయ అధికారులు కె.సంజయ్ కుమార్, వి.అశోక్, బి.జ్యోతి సిబ్బంది ఉన్నారు.

జగనన్న సురక్ష పై సమీక్ష చేస్తున్న కమిషనర్ రామారావు

జగనన్న సురక్ష టీములు సిద్ధం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

జూలై ఒకటో తేదీ నుంచి చేపట్టే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణకు టీములను సిద్ధం చేసినట్టు మున్సిపల్ కమిషనర్ జె.రామారావు చెప్పారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో సచివాలయాల అధికారులు, వాలంటీర్లతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం కార్యక్రమాలు నిర్వహించేందుకు వారం రోజులు ముందుగానే వాలంటీర్లు గడప గడపకు వెళ్లి హౌస్ హోల్డ్స్ దగ్గర వారికి అవసరం అయిన సేవల గురించి వివరాలు సేకరించాలన్నారు. అలా సేకరించిన ప్రజా అవసరాలన్నిటిని జగనన్న సురక్ష ద్వారా టైం షెడ్యూల్ ప్రకారం వారికి వాటిని అందించాలన్నారు. కాగా దీనిపై అవగాహన, ప్రజలతో ఎలా మమేకం కావాలి, ప్రజల అవసరాలను ఎలా సేకరించాలి, వాటికి కావాల్సిన డాక్యుమెంట్స్ ఎలా సిద్ధం చేసుకోవాలి, వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎలా చూసుకోవాలనే విషయాలపై చర్చించారు. పథకం అమలుపై సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

మున్సిపల్ ఎఇగా పవన్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-మండపేట

మండపేట మునిసిపల్ అసిస్టెంట్ ఇంజినీర్‌గా పవన్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ముమ్మిడివరం నగర పంచాయతీ నుంచి ఇక్కడికి వచ్చారు. ఇది ఇలా ఉండగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డివిజనల్ ఇంజినీర్ సత్యనారాయణ విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కు బదిలీ అయ్యారు.

సేవల్లో సామర్లకోట శ్రీ భీమేశ్వర క్లబ్ ప్రథమం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

లయన్స్ క్లబ్ 316 (బి) జిల్లాలో సామర్లకోట శ్రీ భీమేశ్వర క్లబ్ సేవల్లో మొదటి స్థానంలో నిలిచిందని లయన్స్ జిల్లా గవర్నర్ మాటూరి మంగతాయారు అన్నారు. గురువారం లయన్స్ జిల్లా గవర్నర్ మంగతాయారు అధికార పర్యటనలో భాగంగా సామర్లకోట క్లబ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక క్లబ్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే జిల్లా క్లబ్ సమాజ సేవ విషయంలో ప్రథమ స్థానంలో పయనిస్తోందన్నారు. జిల్లా క్లబ్ ద్వారా ఇప్పటి వరకు 15 మెగా ఈవెంట్స్ నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు. కేవలం జిల్లా పరిధిలోని అన్ని క్లబ్బుల్లో ఉన్న సభ్యులందరి సమిష్టి కషితోనే ఇది సాధ్యమైందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నో క్లబ్బులు ఉండగా లయన్స్ క్లబ్ మాత్రం సమాజ సేవ విషయంలో ఎంతో ముందుందన్నారు. 210 దేశాల్లో 14 లక్షల మంది సభ్యులు ఉన్న లయన్స్ క్లబ్ సేవలు అందించడం చిన్న విషయం కాదన్నారు. రానున్న రోజుల్లోనూ జిల్లా క్లబ్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున జిల్లాలోని క్లబ్బులన్నీ ఇదే ఉత్సాహంతో సమిష్టిగా కృషి చేయాలన్నారు. అనంతరం పేదలకు కుట్టు మిషన్లు, గ్రైండర్లు, వంటి సామాగ్రిని అందించారు. ఇటీవల యోగా పోటీల్లో ప్రతిభ చూన యశ్వంత్‌కు నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈదల ఈశ్వర కుమార్, సుధారాణి, సేపేని సురేష్, శ్రీనివాస్, కర్రి ఆదినారాయణ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, గుండు శంకర్రావు, కొర్లమండ వీరభద్రరావు, ఎం.విజయలక్ష్మి, కొర్లమండ శ్రీవాణి, డి.రాజు పాల్గొన్నారు.

సభలో పాల్గొన్న మంగతాయారు

లక్ష్యాలకు అనుగుణంగా భవన నిర్మాణాలు

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో చేపట్టిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ల భవన నిర్మాణాలను సకాలంలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ జిల్లా కలెక్టరు కార్యాలయంలో కలెక్టరు డాక్టర్ కృతికా శుక్లా జిల్లా ప్రజాపరిషత్, వ్యవసాయం, డ్వామా, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, డివిజన్ స్థాయి అభివద్ధి అధికారులతో ప్రభుత్వ శాశ్వత భవనాల నిర్మాణాల ప్రగతిని సమీక్షించారు. ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టినందున జిల్లాలో చేపట్టిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ల భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నిర్మాణ పనులకు ఆటంకం లేకుండా అవసరమైన సిమెంటు, స్టీలు, ఇసుక అందుబాటులో ఉంచినట్లు కలెక్టరు తెలిపారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తయిన మేరకు బిల్లులను అప్‌లోడ్ చేయాలన్నారు. నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్న భవనాలపై అధికారులు ప్రత్యేక దష్టి పెట్టి, ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని కలెక్టరు కృతికా శుక్లా అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్‌పి సిఇఒ ఎ.రమణా రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్‌కుమార్, డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ ఆర్.రమేష్, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.శ్రీనివాస్, కాకినాడ డిఎల్‌డిఒ పి..నారాయణ మూర్తి, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

రీ సర్వే పనుల వేగవంతానికి ఆదేశం

ప్రజాశక్తి-కాకినాడ

భూ రికార్డుల స్వచ్ఛీకరణలో భాగంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం రెండో దశ రీ సర్వే పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. అసిస్టెంట్ సిసిఎల్ఎ ఇంతియాజ్, సర్వే-సెటిల్‌మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ జైన్ గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ కలెక్టరు కృతికా శుక్లా, జెసి ఎస్.ఇలక్కియ, సర్వే అధికారులతో కలిసి హాజరయ్యారు. రెండో దశ రీసర్వే పనులు, మ్యుటేషన్, భూ బదలాయింపు తదితర అంశాలపై సిసిఎల్ఎ అధికారులు జిల్లా కలెక్టర్లతో చర్చించి పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకంలో భాగంగా రెండో దశలో 128 గ్రామాల్లో సర్వే పనులు చేపట్టినట్టు చెప్పారు. ఈ పనులను క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని పనులు వేగవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు ప్రత్యేక కృషి చేయాలని కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎడి సర్వే బి.లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శాటిలైట్ సిటీలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

శాటి లైట్ సిటీ సచివాలయం-3 బి-బ్లాక్‌లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాని నిర్వహించారు. వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పాల్గొన్నారు. ఇంటింటా పర్యటించి ప్రభుత్వ పథకాలను వివరించారు. వాటి అమలు తీరుపై ఆరా తీశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, డ్రెయినేజీల సమస్యలను పలువురు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వీటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట కలిశెట్టి అచ్చెన్నాయుడు, బత్తిన అప్పారావు, రుంకాని రవి, పుచ్చా గోవిందరెడ్డి, బొమ్మి శ్రీను, రుంకాని రమణమ్మ,కుడిపూడి పద్మ, వాలంటీర్లు పాల్గొన్నారు.

మట్టి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల దానాలమ్మ పుంతకు గ్రావెల్ రోడ్డు నిర్మిస్తున్నారు. గురువారం వైసిపి నేత దంగేటి బాపనియ్య, వార్డు సభ్యులు తోట సూరిబాబు, కార్యదర్శి శ్యామ్ సుందర్, కాంట్రాక్టర్ పట్టాభి రామన్నలతో కలసి ఎంపిపి తోరాటి లక్ష్మణరావు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తన దష్టికి వచ్చిందన్నారు. ఈ విషయాన్ని కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డికి తెలియజేశానని అన్నారు. ఆయన వేగంగా స్పందించి పుంతకు గ్రావెల్ రోడ్డు నిర్మించాలని ఆదేశించారన్నారు. మండల పరిషత్ నిధులతో పనులు వేగవతంగా జరుగుతున్నాయనిఅన్నారు.

పనులు పరిశీలిస్తున్న ఎంపిపి లక్ష్మణరావు, తదితరులు

త్వరితగతిన రోడ్డు పనులు పూర్తిచేయాలి

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని మారేడుబాక గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు, మండల ఇంజినీర్ నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నాణ్యత, ప్రమాణాలతో త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు చేయాలన్నారు. అంతేకాకుండా మిగిలిన 11 గ్రామపంచాయతీల్లోనూ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా ద్వారపూడి, కేశవరం గ్రామాల్లో అభివద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని విద్యుత్ సిబ్బందికి తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మాడి సూచించారు. గురువారం రాజమహేంద్రవరం విద్యుత్ భవన్ ఆపరేషన్ సర్కిల్, రాజమహేంద్రవరం విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయా డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివద్ధి పనులను, విద్యుత్ రెవెన్యూ వసూళ్లు, విద్యుత్ సరఫరా అంతరాయాలు, జగనన్న కాలనీ విద్యుద్ధీకరన పనులపై ఆరా తీశారు. 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై, పెండింగ్‌లో ఉన్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులపై సమీక్షించి సూచనలు చేశారు. రాబోయే వేసవి లోపు పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసి వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎపి ట్రాన్స్ కో ఉన్నతాధికారులు, ఎస్ఇ టివిఎసఎన్.మూర్తి, అధికారులు బి.రమేష్‌ప్రసాద్, డి.చంద్రం, ఎవి.సూర్యప్రతాప్ తదితరులు పాల్గొన్నారు..

జులై 1 నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం

ప్రజాశక్తి-కాకినాడ

వచ్చే జూలై 1వ తేదీ నుంచి జగనన్న సురక్ష పథకం అనే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఈ పథకానికి సంబంధించి బుధవారం అమరావతిలో సిఎం జగన్ నేతత్వంలో ఎంఎల్ఎలతో సమావేశం నిర్వహించారు. దీనికి సంబంధించిన వివరాలను కాకినాడ నగరంలో గురువారం ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం తరహాలో కొత్త కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాక ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి అందాలనే ఉద్దేశంతో వాలంటీర్లు ఇళ్లకు వెళ్లి వారి ధ్రువీకరణ పత్రాలను నమోదు చేస్తారని తెలిపారు. వారి ఫిర్యాదులను నమోదు చేసి మెగా మేళా నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు పథకాలను వర్తింపచేస్తారన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో అమలు అవుతుందని, జులై1నుండి నెల రోజుల పాటు ఇంటింటి సర్వే జరుపుతారన్నారు. అర్హత లేకపోతే వారికి కారణాలను వివరిస్తామని, ప్రజలు వారికి సమస్యలు తెలియజేయాలని ద్వారంపూడి కోరారు.

నిర్వాసితులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పోలవరం ప్రాజెక్టు కోసం తమ ఊర్లు, ఇల్లు భూములు త్యాగం చేసిన నిర్వాసితులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దగా చేశాయని సిపిఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు విమర్శించారు. పోలవరంలో మునుగుతున్న లక్షకు పైగా కుటుంబాలకు చట్టాల ప్రకారం ఇచ్చిన హామీల మేరకు సహాయ పునరావాసం కల్పించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. నిర్వాసితుల పునరావాసం కోసం పది సంవత్సరాల నుంచి ఆందోళనలు నిర్వహించిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. వేరే ప్రదేశానికి సాగునీరు అభివద్ధి కోసం సర్వం త్యాగం చేసిన ప్రజల విషయంలో బిజెపి, వైసిపి రెండు ప్రభుత్వాలూ స్పందించట్లేదని, పోరాటాలతోనే ప్రభుత్వాలను కదిలించగలగాలని చెప్పారు. దీనిలో భాగంగా సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పోలవరం నిర్వాసితుల మహాపాదయాత్ర ప్రారంభమయ్యిందన్నారు. పాదయాత్రలో భాగంగా సుమారు 400 కిలోమీటర్లు పాదయాత్ర చేసి జూలై 4న విజయవాడ చేరుకుంటారని ఈ కార్యక్రమంలో పోలవరం ప్రాంతంలోని ఆదివాసీలు గిరిజనులు దళితులు గిరిజనేతర రైతులు వందలాది మంది పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వి.రాజబాబు, డి.అదృష్టదీపుడు, పి.గోపాలకష్ణ, సిహెచ్.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

యానాం వార్తలు

జెట్టి వద్ద నిరసన చేస్తున్న గ్రామస్తులు

గ్రామాభివృద్ధికి సహకరించాలని నిరసన

ప్రజాశక్తి - యానాం

యానాం దరియాలతిప్ప ఏటి గట్టు మార్గంలోని జెట్టీ నుంచి ఐ.పోలవరం మండలం మూలపొలం వరకు పైపులైన్ నిర్మాణానికి సామగ్రి ఎగుమతి చేస్తున్న శ్రీ రాధా ఎంటర్ప్రైజెస్ కంపెనీ తమ గ్రామాభివృద్ధికి సహకరించాలని ఉద్యోగాలు ఇవ్వాలని గ్రామస్తులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. శ్రీ రాధా ఎంటర్ప్రైజెస్ కంపెనీ ప్రతినిధులు, గ్రామస్తులు పరస్పరం చర్చించుకున్నారు. కంపెనీ ప్రతినిధులు గ్రామాభివద్ధికి సహకరిస్తామని గ్రామంలోని స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుకోటి నాగేశ్వరరావు, సబ్బతి శ్రీనివాసరావు, మోకా బుజ్జి పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కోర్సులకు 27న ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - యానాం

యానాం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సీట్ల భర్తీకి ఈ నెల 27 మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపల్ వేలాయుధం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్, సివిల్ ఇంజినీరింగ్ బ్రాంచీల్లో సీట్లకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

సుభానికేతన్ విద్యాసంస్థపై ఫిర్యాదు

ప్రజాశక్తి-కాకినాడ

నిబంధనలకు విరుద్ధంగా క్లాసులు నిర్వహిస్తున్న కాకినాడ రూరల్ మండలం సర్పవరంలో సుభానికేతన్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన గురువారం డిఇఒకు వినతిపత్రం ఇచ్చారు. ఈ నెల 24వ తేదీ వరకు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలన్నిటికీ ఒంటిపూట సెలవులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం జిఒ ఇచ్చిందని, కానీ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా క్లాసులు నిర్వహిస్తున్న విద్యాసంస్థ గుర్తింపుని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు, జిల్లా సహాయ కార్యదర్శి దినేష్ కుమార్, నాయకులు సాహిత్, వాసు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి -కరప

గురజనాపల్లి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ బి.సునీత స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు తన సొంత నిధులతో గురువారం క్రీడా సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. విద్యార్థులు అందరూ బాగా చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. మంచి క్రీడాకారులుగా రాణించాలని, జీవితంలో తమకు నచ్చిన అంశంలో బెస్ట్‌గా నిలవాలని కోరారు. హెచ్ఎం ఎం.సాయిమోహన్, స్టాఫ్ సెక్రటరీ ఐ.ప్రసాదరావు , వ్యాయామ ఉపాధ్యాయులు, నాగలింగేశ్వరావుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం వివి రమణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ నిడదవోలు'ను నిర్మిద్దాం...

ప్రజాశక్తి-నిడదవోలు

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా 'చెత్తను తొలగిద్దాం-స్వచ్ఛ నిడదవోలు'ను నిర్మిద్దామని ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. కోటసత్తెమ్మ ఆలయం చెంతనున్న డంపింగ్ యార్డ్‌లో లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా పట్టణంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్‌లో వేయడంతో పేరుకుపోయిందన్నారు. దీని వల్ల స్థానికులతో పాటూ, యాత్రికులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3.29 కోట్లతో ఏర్పాటు చేసిన ప్రాసెసింగ్ యూనిట్‌వల్ల చెత్త ప్రక్షాళన జరుగుతుందన్నారు. యార్డ్‌లో సుమారు 37వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు పేరుకు పోయాయని తెలిపారు. ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా ప్లాస్టిక్, ఇనుము, గాజు, చెక్క, ఇసుక, వంటివి వేరుచేసి ప్రాసెసింగ్ చేయడం ద్వారా వచ్చే వ్యర్థలను గుంటూరులోని జిందాల్ పవర్ ప్లాంట్‌కు తరలిస్తారన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగడ బాలరాజు, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-అమలాపురం

చిన్న వయస్సు నుంచే విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు గురువారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధ్యక్షులు హి మాన్షు శుక్లా మాట్లాడుతూ గత మే నెల ఒకటో తేదీ నుంచి 31వ తేదీ వరకు వార్షిక వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించారన్నారు. జిల్లాలో వివిధ కళాశాలలో పాఠశాలలు ప్రాంగణాలలో 50 క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించారన్నారు. వీటికి సంబంధించి రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా పరికరాలకు, ఈ 50 క్యాంపులకు రూ.3.50 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఒక్కొక్క క్యాంపుక్ ఖర్చులకు రూ.500 చొప్పున, ప్రశంసా పత్రాలు, ప్రింటింగ్ రూ.500 చొప్పున, క్యాంప్ నిర్వహణకు నియమించిన కోచ్ కు గౌరవ వేతనంగా రూ.వెయ్యిొప్పున పంపిణీ చేయడం జరిగిం దన్నారు. దీనిలో భాగంగా గురువారం క్రీడాకారులకు క్రీడా పరికరాలు ధవపత్రాలు అందజేశారు. ప్రతి ఒక్కరు చిన్ననాటి నుంచి వ్యాయామ అలవాట్లతో పాటుగా చక్కటి జీవనశైలిని అలవర్చుకుంటే జీవితం ప్రశాంతంగా ఉంటుందని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో వార్షిక వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమాలకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రస్తుతం నిర్వహించిన 20 క్రీడాంశాలలో ఆసక్తిని కనబరిచి ప్రతిభాపాటవా లు చక్కటి ప్రోటీన్షియల్ తో క్రీడారంగంలో రాణించి జిల్లాకు రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.అమలాపురం నివాసి రంకిరెడ్డి సాయిరాజ్ సాత్విక్ ప్రముఖ క్రీడాకారుడుగా నిలవడం జరిగిందని యువత అతనిని స్ఫూర్తి ఆదర్శంగా తీసుకొని క్రీడారంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిలాసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు సురేష్ కుమార్, వ్యాయా మ ఉపాధ్యాయులు వివిధ రంగాలకు సంబంధించిన కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బాల భారతి విద్యార్థి నవోదయకు ఎంపిక

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగిలోని బాలభారతి విద్యా నికేతన్ విద్యార్థి మాసగిరి దివ్య ప్రసన్న నవోదయకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం పితాని బాల వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి దివ్య ప్రసన్నను పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్ నాశనం

ప్రజాశక్తి - పెరవలి

మత్తు పదార్థాలను వాడటం ద్వారా భవిష్యత్తు నాశనమవుతుందనినీ తోడు మానసిక వికాస కేంద్రం, డాన్ బాస్కో నవజీవన్ బాల భవన్ స్వచ్ఛంద సేవా సంస్థ విజయవాడ క్లస్టర్ కో-ఆర్డినేటర్ శ్రీతేజ్ కుమార్ అన్నారు. 26న అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ముక్కామల గ్రామ సచివాలయంలో సిబ్బంది ఆధ్వర్యంలో దీన్ని ఆవిష్కరి ంచారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను గ్రామస్తులకు తెలియ జేశారు. యువతను మత్తుపదార్థాల నుంచి కాపాడుకునే బాధ్యత అంద రిపైనా ఉందన్నారు. సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరం
O.S. No. 261/2023
Between:
1. కరుపోలు రాంబాబు, S/o. సూర్యనారాయణ, డోర్ నెం. 4-225, ఉప్పర కాలనీ, ధవళేశ్వరం, రాజమహేంద్రవరం రూరల్, తూ॥గో॥జిల్లా.
2. కరుపోలు సుబ్బారావు, S/o. సూర్యనారాయణ, డోర్ నెం. 4-225, ఉప్పర కాలనీ, ధవళేశ్వరం, రాజమహేంద్రవరం రూరల్, తూ॥గో॥జిల్లా.
3. నైనాల లీలావతి, W/o. వెంకట దుర్గారావు, డోర్ నెం. 23-32-22, పాపరాజు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ అర్బన్, కృష్ణా జిల్లా.
4. అగ్గల పద్మావతి, W/o. స్వామి కుమార్, డోర్ నెం. 4-223, ఉప్పర కాలనీ, ధవళేశ్వరం, రాజమహేంద్రవరం రూరల్, తూ॥గో॥జిల్లా.
-వాదులు
మరియు
1. ది డిస్ట్రిక్ట్ కలెక్టరు, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం
2. ది తాహసీల్దార్, రాజమహేంద్రవరం రూరల్ మండలం, బొమ్మూరు, తూ॥గో॥జిల్లా
-ప్రతివాదులు
నోటీసు
పై నెంబరు దావా గ్రంధమును వాదులు చనిపోయిన కరుపోలు సూర్యనారాయణ గారికి వారసులుగా డిక్లేరు చేయమని కోరుచూ పై కోర్టు వారి వద్ద దాఖలు చేయడమైనది. సదరు దావాపై ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల సదరు వాయిదాకు అనగా **ది. 30-6-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు శ్రీ కోర్టు వారికి తెలియజేసుకోవలెను. లేనియెడల దావాను మీ పరోక్షమందు విచారించబడును.
J.B.S.BAPUJI, Advocate
Rajamahendravaram, Cell: 9866472266

మహారాజశ్రీ రాజమండ్రి 2వ అదనపు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టు
O.S. No. 736/2022
Between:
మందపాటి సత్యనారాయణరాజు -వాది
మరియు
కిలారపు మేరీకుమారి, వగైరాలు
-ప్రతివాదులు
1వ ప్రతివాది: కిలారపు మేరీకుమారి, D/o. కిలారపు రామకృష్ణ (లేటు), డోర్ నెం. 104-4-59, వరలక్ష్మి కాలనీ, హుకుంపేట, రాజమహేంద్రవరం రూరల్ మండలం, తూ॥గో॥జిల్లా.
పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీరు పై కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుట వలన శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం ఈ పేపరు ద్వారా తెలియజేయమని **ది. 13-7-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టుకు మీరు స్వయంగా గాని, లేదా మీ లాయరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 13-07-2023
J.B.S.BAPUJI, Advocate
Rajamahendravaram
Cell: 9866472266

పాస్‌పోర్టు పడిపోయినది
వాకలగరువు గ్రామానికి చెందిన మందపాటి వెంకట రమణ, తండ్రి: నరసింహమూర్తి పాస్‌పోర్టు నెం. **N7194534** ది. 09-06-2023వ తేదీన వాకలగరువు నుండి అంబాజీపేట సెంటర్‌కు జిరాక్స్‌కు వెళుతున్న సమయంలో మార్గ మధ్యంలో నా పాస్‌పోర్టు పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.
మందపాటి వెంకటరమణ
S/o. నరసింహమూర్తి, బుల్లియ్య కాలనీ, వాకలగరువు గ్రామం, అంబాజీపేట మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, సెల్: 95025 16351

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు :: రాజమహేంద్రవరం
Tr.O.P.No. 56/2022
Between:
Kakarlapudi Venkata Pullamraju
...Petitioner
AND
Kakarlapudi Venkata Suryanarayana Raju @ Arasavelli and Others
...Respondents
R-20: D.Sujatha, W/o. Venkata Suryanarayana Raju, Hindu, age 37 Years, Resident of Srirama Nagar Colony, Vizianagaram.
R-22: G.V.V.Appala Narasimha Raju, S/o. Atchutharama Raju, Hindu, age 45 Years, Resident of Bank Colony, Tuni, E.G.District.
R-23: P.Rama Devi, W/o. Chandra Sekhara Raju, Hindu, age 40 Years, Resident of Rambilli Village and Mandal, Visakhapatnam Dist.
R-24: Pinnamaraju Latha Devi, W/o. Saibaba, Hindu, age 35 Years, Resident of Rambilli Village and Mandal, Visakhapatnam Dist.
R-25: Dantuluri Venkata Ramanaraju, S/o. Late Appalanarasimha Raju, Hindu, age 50 Years, Business, Resident of Pithapuram Village and Mandal, E.G.Dist.
R-26: Dantuluri Simhadriraju, S/o. Late Appalanarasimha Raju, Hindu, age 45 Years, Business, Resident of Pithapuram Village andMandal, E.G.Dist.
R-28: Pinnamaraju Vani @ Bangaramma, W/o. (Late) Mani VArma, Hindu, age 30 Years, Resident of Rambilli Village and Mandal, Visakhapatnam Dist.
పై నెంబరు ట్రాన్స్‌ఫర్ ఓ.పి.లో 20, 22, 23, 24, 25, 26, 28 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున **ది.11-07-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
టి.వి.సోమేశ్వరరావు
రాజమండ్రి, **పాలెపు అప్పారావు**
22-6-2023. అడ్వకేట్స్, శ్రీరామ్ నగర్ రాజమండ్రి. సెల్: 98661 28918

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189